# మిడ్‌నైట్ ఛానెల్

"నువ్వా?" అన్నది దిగ్భ్రమతో విరజ.

అతను నవ్వుతూ, చనువుగా ఆమెను దాదాపు ఒరుసుకుంటూ లోపలికి అడుగుపెట్టాడు. వెంటనే తలుపు వేసెయ్యాలనుకుంది. కాని అప్పటికే ఆలస్య మయింది.

"ఎందుకొచ్చావ్?" అన్నది తీవ్రంగా.

"చాన్నాళ్ళయింది కదా నిన్ను చూసి! ఓసారి చూసి పోదామని వచ్చాను."

"చూశావుగా, వెళ్ళు! ఇంకెప్పుడూ ఈ ఇంటి ఛాయలక్కూడా రావద్దు."

"అదేం మాట? ఆత్మీయుల్ని చూడటానికి ఆంక్షలు పెట్టొచ్చా?"

"నువ్వు నాకు ఆత్మీయుడివి కాదు."

"కాదా? పోనీ, మొదటిగా నిన్ను ప్రేమించిన వాడ్ని, పరిస్థితులు అనుకూలంగా వుంటే నీ భర్త హోదాలో ఉండవలసిన వాడ్ని!"

విరజ అలజడిగా చూసిందతని వంక.

"అవన్నీ ఇప్పుడనవసరం. నేనిప్పుడు వివాహితని. నాతో అలాంటి మాటలు మాట్లాడొద్దు. దయచేసి వెంటనే వెళ్ళిపో!"

"అప్పుడేనా? చాలా ఏళ్ళ తర్వాత కలిశాం కదా! ఓసారి ఆనాటి ముచ్చట్లు తలచుకుని కాస్త తేనీరు సేవించి వెళ్తాను. ఈ లోపల మీ ఆయనొస్తే పరిచయం చేసుకుని వెళ్తాను. అన్నట్టు మీ ఆయనేం చేస్తుంటాడు? పిల్లలా?" అతను ముందుకు వంగి ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అన్నాడు.

విరజకి నిప్పుల మీద కూచున్నట్టుంది. సమయం అయిదున్నర కావస్తోంది. మరో పది నిమిషాల్లో భర్త ఆఫీసు నుంచి వస్తాడు. సుఖంగా ఆనందంగా సాగిపోతున్న తమ సంసారంలో ఈ భాస్కర్ వచ్చి కలతలు రేపబోతున్నాడు. 'భగవాన్, నన్ను పరీక్ష చేయకు' అసహాయ స్థితిలో ఉన్న విరజ దేవుడ్ని తలచుకుంది.

అతని వంక సూటిగా చూసి, "ఆ వివరాలన్నీ మరోసారి తీరిగ్గా చెపుతాను. ప్రస్తుతానికి వెళ్ళిపో... ప్లీజ్!" అభ్యర్థించింది విరజ. అతను బయట భర్త నేమ్ బోర్డ్ చూశాడని ఆమెకు తెలీదు.

భాస్కర్ విలాసంగా నవ్వి, "అంతమాత్రానికే అలా భయపడిపోతావేం? మరేం ఫర్వాలేదు. అలా కూచో - నిల్చునే వున్నావు... ఆ! చెప్పు. మీ ఆయన నిన్ను బాగా చూసుకుంటున్నాడా? నాకన్నా అందగాడా? ఎంత మంది పిల్లల్ని పుట్టించాడు నీకు?..." అన్నాడు.

అతని మాటల్లోని వ్యంగ్యానికి, నీచత్వానికి ఒంటిమీద తేళ్ళు జెర్రులు పాకుతున్నట్టుగా అనిపించింది. అసలు వీడికి తను ఇల్లెలా తెలిసింది? తనీ ఊళ్ళో ఉన్నట్టు ఎవరు చెప్పారు? జరిగి పోయిందంతా ఓ పీడకల అనుకుని తనెప్పుడో ఆ సంగతులు మరచిపోయింది. ఎనిమిదేళ్ళ తరువాత, ఎక్కడి నుంచో ఊడిపడ్డాడు అకస్మాత్తుగా.

"కాసిని మంచినీళ్ళిస్తావా?" తీరిగ్గా కూచుని అతను సాగిస్తున్న సంభాషణ చూస్తుంటే ఇంతలో కదిలివెళ్ళేలా కనిపించలేదామెకు. అతను కావాలనే తాత్సారం చేస్తున్నాడు. ఆయన వచ్చే టైమయిపోతోంది. ట్యూషన్‌కి వెళ్ళిన పిల్లలిద్దరు మరో పావు గంటలో తిరిగొస్తారు. ఆయనకేమని సమాధానం చెప్పగలదు?

మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది. భాస్కర్ నీళ్ళు తాగి గ్లాసు పక్కన పెడుతూ, "కాస్త కాఫీ, టీ, అదీ లేకపోతే నీ అధరామృతం... ఏదైనా..." అర్థోక్తిలోనే ఆగి నవ్వాడు. అతను అడిగిన తీరుకు అసహ్యం వేసింది. అతనలా నవ్వినప్పుడల్లా పీకలదాకా కోపమొస్తోంది.


ముందీ మనిషిని బయటకు పంపెయ్యాలి. భర్త వచ్చే వరకు ఉంటే, చేతులారా తద్దినం తెచ్చి పెట్టుకున్నట్టే! ఏదొకటి వాగక పోడు. ఆ సంగతి కాస్తా ఆయనకు తెలిసిపోతే... ఊహు, ఆయన ముందు నిల్చోలేదు. తలెత్తుకోలేదు. బహుశా, ప్రాణాలతో ఉండలేదేమో!?

విరజకి టెన్షన్‌తో తలపగిలిపోతోంది. ఒక్కో క్షణం గడిచిన కొద్దీ మృత్యువుకి అభిముఖంగా అతి సమీపంగా వెళ్తున్నట్టనిపిస్తోంది.

భాస్కర్‌తో ఒకప్పుడు చాలా చనువుగా తిరిగింది తను. ఇద్దరు సినిమాలకి వెళ్ళారు, షికార్లు చేశారు. ఎన్నోసార్లు బీచ్ దగ్గర ఒకరి ఒళ్ళో మరొకరు అతి సన్నిహితంగా గడిపారు. జన్మజన్మలకీ తామిద్దరు జంటగానే ఉండాలని కోరుకున్నారు. ఒకటి రెండు సార్లు భాస్కర్ తనని అనుభవించడానికి ప్రయత్నించాడు. తను సున్నితంగా విడిపించుకుంది. పెళ్ళయ్యే వరకు పవిత్రంగా ఉండాలన్నది, ముద్దులతో సరిపెట్టేది. అయినా అతను రెండు మూడు సార్లు తనని బిగి కౌగిలిలో బంధించి, తన శరీరాన్ని ఆర్తిగా స్పృశిస్తూ ఎక్కడెక్కడో తడిమేవాడు. తను వారించేది అయినా వినేవాడు కాదు.

చివరకు ఓసారి అతనికి లొంగిపోయే సమయానికి అతని నిజస్వరూపం బయటపడింది.

# ఎదురు తిరిగిన లేడి



బొమ్మిడి అచ్చారావు



## కోకోకోలా తాగేపిల్లకి రక్తమంటే భయమా?

***సీ**నంతా ఎర్రని బాక్‌గ్రౌండ్‌తో ఉన్నా ఎడాపెడా నటించేసి డబ్బు చేసుకున్న కోకోకోలా పిల్ల (ఇంకెవరూ కరిష్మాయే) కి రక్తం అంటే భయంట. 'రక్తాన్ని చూస్తే భయం, బెదురూనూ. అందుకే హారర్ చిత్రాలని చూసేదాన్నే కానండోయ్' అంటోంది కరిష్మా. మరి సిన్మా అన్నాక థ్రిల్లరూ, వయలెన్సూ, రక్తమూ లేకుండా వుంటాయా? మరి సిన్మాల్లో నటించకుండా వున్నావా? అంటే 'నేను నటించే సిన్మాల్లో అలాంటి దృశ్యాలు ఉండకూడదని నియమం ఏమీ లేదు. లక్కీగా ఇంతవరకూ మోతాదు మించలేదు నా అదృష్టం అదంతా' అని అంటోంది పిల్లికళ్ళ పిల్ల (అయినా పిల్లికళ్ళ పిల్లలని నమ్మకూడదని అంతా అంటారు. నిజమేనేమో!)*

అతనికిది వరకే పెళ్ళయ్యింది! భార్య పురిటికి పుట్టింటికి వెళ్ళింది. ఈ మధ్య కాలంలో అతను తనని ఆకర్షించి తనని పెళ్ళి చేసుకుంటానని ప్రమాణం చేసి తనతో చనువును పెంచుకుని అనుభవించే వరకు వచ్చాడు. తను అతని మాటల్ని నమ్మింది సహజంగానే. తల్లిలేని తనని తండ్రి అన్నీ అయి పెంచాడు. ఆయనకు తమ పెళ్ళి విషయం చెప్పి అనుమతి కోరాలనుకుంటుండగా ఆ ఘోర నిజం బయటపడింది.

ఆ రోజు అనుకున్న ప్రకారం బీచ్‌లో చాలా సేపు ఎదురు చూసింది. ఆ రోజు ఇక అతనికి తన సర్వస్వం అప్పగించి అతన్ని ఆనందపెట్టడానికి మానసికంగా ప్రిపేరయిపోయింది. అయితే అతను ఎంత సేపటికి బీచ్‌కు రాకపోవటంతో, అతన్ని చూడాలని మనసు ఆరాటపడుతుంటే మొదటిసారిగా, అతను చెప్పిన గుర్తుల్ని బట్టి అతనిల్లు వెతుక్కుంటూ వెళ్ళింది. అప్పుడు తెలిసింది అతని గురించిన నగ్నసత్యం!

ఆ రోజే అతని భార్య పురిటి నుంచి తిరిగొచ్చింది. ఆమెతోబాటు ఆమె తల్లిదండ్రులు కూడా వచ్చినందువల్ల భాస్కర్ ఆ పనుల్లో పడి తనని కల్సుకోవటంలో కాస్త జాప్యం చేశాడు. తనకి నిజం తెలిసిపోయింది. అదేగాని తను అతనింటికి వచ్చి వుండకపోతే ఆ రోజే తన శీలం బుగ్గిలో కలిసిపోయుండేది! తానీనాడిలా జీవించి ఉండేది కాదు.

ఆ తర్వాత అతని ముఖం చూడకూడదని నిర్ణయించుకుంది. రెండు మూడు సార్లు తనని కల్సుకోవాలని ప్రయత్నించాడు. కాని తను పడనివ్వలేదు. ఈ లోపల రాజమండ్రి నుంచి తనకు సంబంధం రావటం, వినోద్‌కి తను నచ్చటం, క్షణాల్లో సంబంధం కుదుర్చుకోవటం, వైజాగ్ నుంచి భర్తతో కలిసి రాజమండ్రి వచ్చెయ్యటం - చాలా వేగంగా జరిగిపోయాయి.

''వైజాగ్ నుంచి ఎప్పుడొచ్చావని అడగవేం?'' భాస్కర్ సిగరెట్టు ముట్టించుకుంటూ అడిగాడు.

విరజ గోడ గడియారం వైపే చూస్తోంది. కొద్ది నిమిషాలు మాత్రమే వ్యవధి వుంది - భర్త, పిల్లలు ఇంటికి చేరుకోవటానికి! ఏదో, చిన్ననాటి స్నేహితుడని పరిచయం చేస్తే వినోద్ అంతలోనే అపార్థం చేసుకోడు. అతనలాంటి వ్యక్తి కాదు. కాని ఈ భాస్కర్ ... మేక వన్నెపులి! నయవంచకుడు. ఎంతకైనా తెగినవాడు. తన గురించి అసహ్యంగా వాగితే...!?

ఎనిమిదేళ్ళ క్రితమే అతని గురించిన జ్ఞాపకాల్ని శాశ్వతంగా సమాధి చేసేసింది. అనుకూలుడైన భర్తతో, పండంటి పిల్లలతో ఎలాంటి కలతలు లేకుండా సుఖప్రదమైన జీవితం గడుపుతోంది. కాని... ఎనిమిదేళ్ళ తర్వాత ఊడిపడి మళ్ళీ తన జీవితంలోకి తొంగి చూస్తున్నాడీ రాస్కెల్!

''ఇందాకా ప్రొవిజన్ స్టోర్సులో చూశాను నిన్ను. నీకు తెలియకుండా నిన్ననుసరించి వచ్చాను. మీ ఇల్లు చూశాను. అక్కడే పలకరించి వుంటే నువ్వు అడ్రసు కూడా తెలియనిచ్చే దానివి కాదని నాకు తెలుసు.''

అప్పుడు గుర్తొచ్చింది విరజకు. అవును! అంత క్రితమే తమ ఇంట్లోకి సరుకులు తీసుకు రావటానికి జనరల్ స్టోర్సుకి వెళ్ళొచ్చింది తను! లోపలికొచ్చి తలుపు మూస్తుండగానే కాలింగ్‌బెల్ మోగింది. తలుపు తెరిస్తే ఎదురుగా ఇతను!

భాస్కర్ లేచి ఆమె దగ్గరగా వచ్చాడు. అప్రయత్నంగానే రెండడుగులు వెనక్కు వేసింది. ఇతను కావాలనే తన కాపురంలో చిచ్చుపెట్టడానికొచ్చాడు. వినోద్‌తో అంతా చెప్పేస్తాడు. అందుకే వెళ్ళకుండా ఆలస్యం చేస్తున్నాడు.

''ఈ ఫోటో ఎలా వుంది? నీ దగ్గిర ఓ కాపీ ఉండాలనుకుంటున్నాను. కదూ!?''

విరజ భాస్కర్ చూపించిన ఫోటో చూసి స్థాణువులా నిల్చుండిపోయింది. అది భాస్కర్‌తో ఎనిమిదేళ్ళ క్రితం కలిసి సరదాగా తీయించుకున్న ఫోటో! చాలా సన్నిహితంగా భార్యాభర్తల్లా క్లోజ్‌గా ఉన్న పోజులో తీసిన బస్ట్‌సైజ్ ఫోటో!

ఆ ఫోటో తీయించుకున్న నాలుగు రోజులకే భాస్కర్ రహస్యం బయటపడింది. తనకి అంత క్రితం రోజే ఫోటో కాపీ ఇచ్చాడు. అతని నిజ స్వరూపం తెలిసిన మరుక్షణం దాన్ని ముక్కలు ముక్కలుగా చేసి పారేసింది. కాని అతని దగ్గర కాపీ లుంటాయనే విషయం మరచింది.

అంటే భాస్కర్ చాలా ప్లాన్ మీదే వచ్చాడన్నమాట! అసలీ ఊరెందుకొచ్చాడు? తననిలా వేధించటానికేనా?

''ఇవికూడా భద్రంగా దాచుకున్నాను, నీ జ్ఞాపకార్థం'' అతని చేతిలో ఈసారి మడతపెట్టిన ఉత్తరాలు!

స్తంభించిపోయింది విరజ.

బ్లాక్ మెయిలా? అవి అతనికి అప్పట్లో తను రాసిన ప్రేమ లేఖలు! తనకతను రాసిన లేఖలు అప్పుడే చించేసింది, ఫోటోతోబాటు. కాని అతను మాత్రం అన్నీ జాగ్రత్త పెట్టాడు. ఇవి చూశాక వినోద్ తనని క్షమిస్తాడని ఆశించడం దురాశే అవుతుంది. తన భార్య పెళ్ళికి ముందు మరో మగాడితో సన్నిహితంగా తిరిగిందని, ఉత్తరాలు రాసిందని, ఫోటోలు కూడా దిగిందని తెలిస్తే ఏ భర్తా సహించడు గాక సహించడు.

వినోద్ స్వతహా మంచివాడు. కాని అతని

మంచితనాన్ని ఈ ఫోటో ఉత్తరాలు కప్పేస్తాయి. అతన్ని రాక్షసుడిగా మారుస్తాయి.

'భగవాన్, ఏమిటి నాకీ అగ్ని పరీక్ష!' నిస్త్రాణంగా కుర్చీలో వాలిపోయింది విరజ.

''రిలాక్సవు విరూ...''

త్రాచుపాములా తల తిప్పింది విరజ. ''నన్నలా పిలిచే అధికారం నీకు లేదు. నువ్వెందుకొచ్చావో నాకు బాగా అర్థమయ్యింది. పెళ్ళియిన దాన్ని, ఇద్దరు బిడ్డల తల్లిని. నన్నిలా వేధించటం నీకు న్యాయం కాదు. ఇకనైనా దయచేసి వెళ్ళిపో!'' అన్నది నిస్సహాయమైన గొంతుతో.

సరిగ్గా అప్పుడే పిల్లలిద్దరు అల్లరి చేసుకుంటూ లోపలికి వచ్చారు. భాస్కర్‌ని చూసి టక్కున నిల్చుండిపోయారు.

ఏడేళ్ళ పాప, నాలుగేళ్ళ బాబు!

''చాలా ముద్దొస్తున్నారు, నీ పిల్లలేనా?'' అడిగాడు భాస్కర్. విరజ అసహనంగా, అవునన్నట్టు తలాడించింది.

''నీ పేరేం బాబూ'' పలకరించాడు భాస్కర్.

''నా పేరు సమీర్. ఎల్కేజీ'' చెప్పాడు బాబు స్పష్టంగా.

''నీ కూతురు అచ్చం నీలాగే ఉంది విరూ ...'' అతని మాటల్ని ఒక్క చూపుతో తుంచేసింది విరజ.

''ఈ అంకుల్ ఎవరు మమ్మీ?'' పాప అడిగింది.

భాస్కర్ వెంటనే, ''నేను మీ మమ్మీకి....'' అంటూ ఏదో చెప్పబోయాడు.

''ప్లీజ్, వెళ్ళిపో! ఏం చెప్పొద్దు'' అరిచింది విరజ.

పిల్లలు అద్దంలాంటి వారు. ఉన్నదున్నట్టు, విన్నది విన్నట్టు, చూసింది చూసినట్టు సంకోచించకుండా చెప్పేస్తారు. విరజ పిల్లలు ఇంకాస్త చురుకు పాలెక్కువ ఉన్నవాళ్ళు!

భాస్కర్ ఏమనుకున్నాడో లేచి విరజకి చాలా సమీపంగా వచ్చి నిల్చుని ''రేపు వస్తాను, నాక్కావలసింది నీ దగ్గరుంది. అడిగి దర్జాగా తీసుకుని మరీ వెళ్తాను, సిద్ధంగా వుండు. వస్తా...'' అంటూ బయటకి వెళ్ళిపోయాడు.

గుండెనిండా ఊపిరి పీల్చుకుంది విరజ.

పిల్లలు ఈ విషయాన్ని భర్తతో చెప్పేస్తారేమో! భర్తతో అతనెవరని చెప్పాలి? తనొచ్చే వరకు ఎందుకు వేచి వుండలేదని వినోద్ అడిగితే ఏం చెపుతుంది? పోనీ పిల్లలతో అతనొచ్చిన సంగతి తండ్రికి చెప్పొద్దని చెపితే..! అది అసలే మంచిది కాదు. వద్దన్న విషయమే చెపుతారు పిల్లలు.

భాస్కర్ అలా వెళ్ళాడో లేదో వినోద్ లోపలకు వచ్చాడు. పిల్లలు తండ్రికి ఎదురు వెళ్ళి అతని చేతిలోని పాకెట్లు అందుకుని ఆనందంగా బయటకు పరుగులు తీశారు.

''సారీ విరూ, ఆలస్యమైంది. ఏదైనా పిక్చర్‌కి పోదామనుకున్నాం కదూ, ఈ రోజు! అనుకోకుండా ఆఫీసులో పని తగిలింది. రేపు వెళ్తాం, సరేనా?'' అన్నాడు వినోద్ - విరజ భుజం చుట్టూ చేయివేసి ప్రేమగా ఆమె కళ్ళలోకి చూస్తూ.

విరజ ఇంకా మామూలు మనిషి కాలేకపోతోంది. బలవంతాన చిరునవ్వు ముఖాన పులుముకుని ''మరోసారి వెళ్దాం లెండి! సినిమా పారిపోతుందా?'' అన్నది.

వినోద్ నవ్వేసి లోపలకు వెళ్ళాడు.

ఆ రాత్రంతా కలత నిద్రలోనే గడిపింది విరజ. భాస్కర్ విషయం పిల్లలు భర్తతో చెప్పేస్తారేమోనని భయపడింది. పిల్లలు ఆ విషయాన్ని అప్పుడే మరచిపోయారు. అయినా రేపు గుర్తొస్తే తప్పకుండా చెప్తారు. రేపు మళ్ళీ భాస్కర్ వస్తానన్నాడు. తన దగ్గరున్నది దర్జాగా తీసుకుంటాడట. తనని పాడుచెయ్యాలని కంకణం కట్టుకున్నట్టున్నాడు.

ఆమెకు ముచ్చెమట్లు పోశాయి.

''నీ మూడ్ బావున్నట్టు లేదు. ఏమిటలా డల్‌గా ఉన్నావు?'' అని అడడిగేశాడు కూడా వినోద్. ఆమె నవ్వేసి, అతన్ని లాలించి నిద్రపుచ్చింది.

ఆమె గుండెల్లో తలపెట్టుకుని నిద్రపోయాడు వినోద్.

OOO

''అన్న ప్రకారం వచ్చేశాను. నిన్న నీ మాట మన్నించి వెళ్ళిపోయాను. ఈ రోజు నా కోరిక తీర్చాల్సిందే!'' అన్నాడు భాస్కర్ కోరగా నవ్వుతూ. అప్పుడు మధ్యాహ్నం రెండు గంటలయింది.

విరజ అతన్ని చూసి ఈసారి భయపడలేదు. గత రాత్రే ఓ నిర్ణయానికొచ్చింది. భర్తకు తన గురించి చెడుగా తెలిసే లోపలే, భాస్కర్‌ని చంపి, తను చనిపోతుంది. ఆ నిజం వాడితోనే సమాధి అయిపోతుంది. తన ప్రాణంపోయినా ఫరవాలేదు. భర్త దృష్టిలో తను పతితగా మిగిలిపోకూడదు.

''ఎందుకొచ్చావు? నీకేం కావాలి, డబ్బా?'' అడిగింది విరజ.

''ఛ, డబ్బుకాశించి వచ్చాననుకున్నావా? నిన్ను మర్చిపోతున్న సమయంలో నిన్న కనిపించి నాలో కోరికలు రేపావు. ఎనిమిదేళ్ళ క్రితం తీరని కోరిక ఈ రోజు తీర్చుకోవాలనుకుంటున్నాను'' నవ్వాడు భాస్కర్.

''అబద్ధం! నువ్వు నిన్న ఫోటోతోను, ఉత్తరాలతోను సిద్ధంగా ఉన్నావంటే, ఇదివరకే నీకు మా ఇల్లు తెలుసు. అందుకే నన్ను బ్లాక్ మెయిల్ చేసి మావారొచ్చే ముందు నన్ను ఇరకాటంలో పెట్టి, నన్ను అనుభవించాలని ప్లాన్ చేశావు. కాని, మనసా, వాచా

## నేనూ 'గోవిందా' ఫాన్‌నే!

**నా**కీమధ్య ఓ కలొచ్చింది. నేనో రాజ కుమారుడితో తిరుగుతున్నట్టు. ఎవరో చెప్పుకోండి చూద్దాం? అందీమధ్య రాణీముఖర్జీ. ఆ రాజ కుమారుడు గోవిందా అని నీవు మాకు చెప్పక్కర్లా తల్లీ – అది కల గాదు నిజంగానే మేం చూస్తున్నాం అంటూ గోలపెడ్తున్నారు బాలీవుడ్ జనాలంతా. ఇదిట్లా ఉంటే, హిందీ సిన్మాలంటే నాకెంతో ఇష్టం. నేను 'గోవిందా' ఫాన్‌ని తెల్సా? (గోవిందా! 'గో'వింద!) అంటోంది 'హ్యూమన్ బాంబ్' మార్క్ తార ఆయేషా థార్కర్. అమ్మా! నీకు గోవిందా సంగతి తెలుసో తెలీదోగానీ, రాణీముఖర్జీ కల సంగతీ, వారిద్దరూ తిరుగుతున్న ఇలలో సంగతీ తెలీదా? తెలీకపోతే తెలుసుకొని జాగ్రత్త పడితే బెటర్. ఆనక ఫైరైపోయి లాభం లేదని ఆయేషాకెవరు చెప్తారు?





## 24 గంటల్లో సిన్మా

**ప్రపంచ రికార్డ్ సాధించి గిన్నిస్‌బుక్‌లో కెక్కిందో చిత్రం. కారణం కేవలం 24 గంటల్లో ఇది నిర్మించబడింది. దీనిపేరు తమిళంలో 'స్వయం వరం'. ఈ చిత్రంలో డజను హీరోలూ వారి సరసన డజను హీరోయిన్లూ నటించారు. తొమ్మిది మంది దర్శకులు ఈ చిత్రానికి. ఈ సిన్మా తమిళ్‌లో బాగానే (24 గంటలు పైగానేనా అనంటారా?) ఆడింది. తెలుగులో 'పెళ్ళంటే ఇదేరా' అనే పేరుతో వస్తూంది అతి త్వరలో. చూద్దామా మరి? (ప్రేమంటే ఇదేరా, అనే చిత్రం వచ్చిన రెండ్నెల్లకే 'పెళ్ళంటే ఇదేరా' అని మరో చిత్రం రావడం తమాషాగా లేదూ?)**

నా భర్తకే అంకితమైన దాన్ని! నేను నీకు లొంగను'' అన్నది విరజ. ఆమె గొంతులో స్థిర నిర్ణయం ధ్వనించింది.

భాస్కర్ ఒక్క ఉదుటున ఆమెను దొరకబుచ్చుకుని తన కౌగిట్లోకి తీసుకున్నాడు. ఆమె ముఖాన్ని ముద్దులతో ముంచెత్తాడు. ఆమె గింజుకుంది. భాస్కర్ ఉక్కు పిడికిలిలో ఆమె నలిగిపోతోంది. భాస్కర్ ఆమె చీరపట్టి లాగేశాడు. బ్లౌజు సర్రున చించేశాడు. అదుపు తప్పిన ఆవేశంతో ఆమెను అలాగే నేలమీద పరుండబెట్టి ఆమెను పూర్తిగా ఆక్రమించుకోబోయాడు. విరజ ఎట్టి పరిస్థితుల్లోను అతనికి లొంగదలచుకోలేదు. తన మానం పోవటానికి ముందే వాడి ప్రాణమైనా పోవాలి, తన ప్రాణమైనా పోవాలి.

భాస్కర్ మరింత ముందుకు సాగి, ఆమెను తన స్వాధీనంలోకి తెచ్చుకునేంతలో విరజ చెయ్యి మెల్లగా చాపి తలుపు చాటున దాచిన కూరలు తరిగే కత్తిని అందుకుంది. భాస్కర్ తన కార్యక్రమంలో మునిగిపోయి ఆమెను గమనించలేదు.

మరుక్షణం భాస్కర్ తల విరజ చేతిలోని కత్తిపీటకు ఎరయిపోయేదే!

సరిగ్గా అప్పుడే భళ్ళున తలుపులు తెరుచుకున్నాయి. ఇద్దరి చూపులు అప్రయత్నంగా గుమ్మం వైపు తిరిగాయి.

గుమ్మం పొడవునా వినోద్ నిలబడి ఉన్నాడు. అతని చేతిలో బెల్టు. కాలరుద్రుడిలా కనిపిస్తున్నాడు.

విరజ చేతిలో కత్తిపీట అసంకల్పితంగా జారిపోయింది. అయిపోయింది, అంతా అయిపోయింది. ఇన్నాళ్ళు భర్తకు ఏ రహస్యం తెలియకూడదనుకుందో అది కాస్తా తెలిసిపోయింది! ఇక తను బతికి ప్రయోజనం లేదు.

మరుక్షణం భాస్కర్ ఒంటి మీద వినోద్ బెల్టు వికృతంగా నృత్యంచేసింది. భాస్కర్‌ని దొర్లించి మరీ కొట్టాడు. దెబ్బలకు భాస్కర్ ముఖం చీరుకుపోయింది. రక్తం ధారాపాతంగా కారిపోతోంది. భాస్కర్ పైకి లేవటానికి ఎంత ప్రయత్నించినా అవయవాలు సహకరించలేదు.

''రాస్కెల్, ఆ ఫోటో ఉత్తరాలు ఇటివ్వు! ఊ!'' గర్జించాడు వినోద్.

భాస్కర్ అతి కష్టం మీద దుస్తుల్లో నుంచి ఫోటో, ఉత్తరాలు తీసి వినోద్‌కి అందించి రెండు చేతులు ఎత్తి దండం పెట్టి ''నన్నొదిలెయ్యండి సార్!'' అంటూ వేడుకున్నాడు.

వినోద్ ఉత్తరాన్ని ఫోటోని ముక్కలుగా చించేశాడు.

సరిగ్గా అప్పుడే నేలమీద పడున్న కత్తిపీటను అందుకుంటోంది విరజ, తనని తను నరుక్కోవటానికి! మెరుపులా ఆమె వైపు దూకి ఆమె ప్రయత్నం భగ్నం చేశాడు వినోద్.

విరజ ఏడుస్తూ నేలమీద కూలబడిపోయింది. ఏడుస్తూనే భాస్కర్ లాగేసిన చీరను అరకొరగా చుట్టుకుంది. భర్త ముఖంలోకి చూడలేకపోతోంది.

వినోద్ భాస్కర్‌ని లేపి గుమ్మంవైపు తోశాడు. 'గెటౌట్ రాస్కెల్! మళ్ళీ ఈ ఇంటి ఛాయలకు రాకు'' అన్నాడు రౌద్రంగా. భాస్కర్ కుంటు కుంటూ వెళ్ళిపోయాడు.

''ఏమండీ నేనే పాపం...'' ఏదో చెప్పబోయింది విరజ.

''నువ్వేమీ చెప్పనక్కర్లేదు విరూ! నాకంతా తెలుసు. నువ్వు నిప్పులాంటి దానివనీ, నీలో దోషం లేదనీ మన పెళ్ళయిన కొత్తల్లోనే తెలుసు. అప్పట్లో నీకు డైరీరాసే అలవాటుండేదనుకుంటాను. నీ డైరీలో నీ మనసు దర్పణంలా ప్రతిబింబించింది. అనుకోకుండా ఓసారి ఆ డైరీ నేను చూడటం జరిగింది...''

విరజ కళ్ళు విశాలమయ్యాయి. ''అయితే, ఇన్నాళ్ళుగా ఎప్పుడూ నాకీ విషయం చెప్పలేదేం?!'' అడిగింది.

''ఎందుకు చెప్పటం? నువ్వు పవిత్రురాలివని నాకు తెలుసు. ఇప్పుడైనా చెప్పేవాడ్ని కాదు. వీడు ఉదయం మా ఆఫీసుకి వచ్చి నన్ను పక్కకు పిలిచి ఉత్తరాలు, ఫోటోలు చూపించాడు. నా మనసు విరిచెయ్యాలని చూశాడు. నేను అవతలకి పొమ్మన్నాను. తర్వాత వీటిని నీకు చూపించి బెదిరిస్తాడేమోనని ఆలోచన వచ్చింది. అందుకే ఈ సమయంలో బయల్దేరి వచ్చాను. నా ఊహ నిజమే అయింది. నేను రావటం ఓ క్షణం ఆలస్యమై వుంటే నిన్ను హంతకురాలిగా చూడవలసి వచ్చేది. కిటికీ లోపల్నుంచి అంతా చూస్తున్నాను. అయితే నువ్వింత సాహసం చేస్తావని అనుకోలేదు'' వినోద్ ఆమెను పైకిలేపి తన గుండెలకు హత్తుకున్నాడు.

విరజ ఏడుస్తూ భర్త గుండెల్లో తలదాచుకుంది. ఆమె వెన్ను ఆప్యాయంగా నిమిరాడు వినోద్.

★